**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:218 | గురువారం మార్చి 05, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




2లో

## శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌక మునక..

## 100 మందికిపైగా గల్లంతు?

## పెంటగాన్ నివేదిక లీక్..

**అమెరికా వద్ద తగ్గిపోతున్న క్షిపణి నిల్వలు**



2లో

## ఆ దేశాలపై అమెరికా యుద్ధం..

### రూ.లక్షల కోట్ల ఖర్చు!

2లో విదేశీ యుద్ధాల్లో జోక్యాన్ని తగ్గించుకుంటామని అమెరికా పలు సందర్భాల్లో పేర్కొన్నప్పటికీ.. తాజాగా ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్ పై భీకర దాడులు కొనసాగిస్తోంది. మాజీ అధ్యక్షుల మాదిరిగానే డొనాల్డ్ ట్రంప్ కూడా పశ్చిమాసియాలో తన వ్యూహాలను అమలు చేస్తున్నారు. సెప్టెంబర్ 11, 2001 దాడుల తర్వాత మూడు దేశాలపై పూర్తిస్థాయి యుద్ధం చేసిన అమెరికా, రెండున్నర దశాబ్దాల్లో మొత్తంగా పది దేశాలపై సైనిక చర్య చేపట్టింది. ఇందుకోసం భారీగా ఖర్చు చేసింది.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ: చంద్రబాబు

అమరావతి: వైకాపా హయాంలో అనేక కంపెనీలను తరిమేశారని సీఎం చంద్రబాబు అన్నారు. జాకీ, లులు, అమర్‌రాజా, ఫ్రాంక్లిన్, టెంపుల్‌టన్ కంపెనీలను వెళ్లగొట్టారని తెలిపారు. పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉద్యోగాల కల్పన అంశంపై శాసనసభలో సీఎం ప్రసంగించారు.

"వైకాపా హయాంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన పరిస్థితి. ఎవరికీ నైపుణ్యాలను కల్పించలేకపోయారు. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి దానిపై ఓ కమిటీని కూడా నియమించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ మారింది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రామిక ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం""ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎంఎస్ఎంఈలో 2.48 లక్షల మందికి, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్లు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 మందికి వచ్చాయి. మొత్తంగా 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పన ఇప్పటి వరకూ జరిగింది. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ జోన్స్‌తో అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది" అని చంద్రబాబు అన్నారు.



# తిరుమల లడ్డూ కల్తీ అంశంపై చర్చ..

## శాసన మండలిలో గందరగోళం

- **చర్చకు అనుమతి:** శాసన మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాల తర్వాత ఛైర్మన్ మోషేను రాజు ఈ అంశంపై చర్చకు అనుమతించారు.
- **సమయ కేటాయింపు:** ఈ చర్చ కోసం మొత్తం ఒక గంట సమయాన్ని కేటాయించారు. ఇందులో వైకాపాకు 30 నిమిషాలు, తెదేపాకు 20 నిమిషాలు, ప్రభుత్వ వివరణకు 10 నిమిషాలు కేటాయించారు.
- **హెరిటేజ్ ప్రస్తావన:** స్వతంత్ర ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చర్చను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆరోపణలు చేస్తూ, హెరిటేజ్ సంస్థ ప్రస్తావన తీసుకువచ్చారు.



2లో

అమరావతి: ఏపీ శాసన మండలిలో గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాల అనంతరం తిరుమల లడ్డూ కల్తీ అంశంపై మండలి ఛైర్మన్ మోషేను రాజు చర్చకు అనుమతించారు. దీనికోసం మొత్తం గంట సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. వైకాపాకు 30 నిమిషాలు, తెదేపాకు 20 నిమిషాలు, ప్రభుత్వం వివరణ ఇచ్చేందుకు 10 నిమిషాలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

# లడ్డూ కల్తీ..



### వారిని దేవుడు వదిలిపెట్టడు: మంత్రి లోకేశ్



2లో

- **డిక్లరేషన్ అంశం:** దేవుడిపై నమ్మకం ఉందనే డిక్లరేషన్‌పై జగన్ కనీసం సంతకం కూడా చేయలేదని విమర్శించారు.
- **కల్తీ ధృవీకరణ:** తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని సీబీఐ (జడీX) నివేదికలో స్పష్టంగా ఉందని, వైవీ సుబ్బారెడ్డి కూడా ఈ విషయాన్ని అంగీకరించారని పేర్కొన్నారు.
- **మార్కెట్ ధరలు:** ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు పెరిగినంత మాత్రాన, గత ప్రభుత్వం చేసినట్లు తాము కూడా కల్తీ నెయ్యిని వాడాలా అని ప్రశ్నించారు.

# పిపిపి విధానంలో వైద్య కళాశాల పూర్తి

- మొత్తం వ్యయం రూ. 8,480 కోట్లు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి సత్యకుమార్ వెల్లడి

పది వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రెండు దశల్లో నిర్మాణం చేపడుతున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు.

2లో



# ఐఏఎస్, ఐపీఎస్‌లను సీఎం బెదిరిస్తున్నారు: హరీశ్‌రావు



2లో

# అగ్నిప్రమాదాల నివారణకు కఠిన చర్యలు



- **బహుళ అంతస్థుల్లో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి**
- **సవరణ బిల్లు ఆవశ్యకతను వివరించిన హోంమంత్రి అనిత**

ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

2లో

# జగన్, భూమన, వైవీ సుబ్బారెడ్డి ఆర్గనైజ్డ్ క్రైమ్ చేశారు: పంచుమర్తి అనురాధ



అమరావతి: తిరుమల శ్రీవారిపై గతంలో జగన్ ప్రభుత్వం కక్షగట్టిందని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసన మండలిలో జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. టెండర్ నిబంధనలను సవరించి ఇష్టానుసారం వ్యవహరించారని విమర్శించారు. "అనేక భయంకరమైన రసాయనాలు కలిసి ఉన్నవాటికి ఆవు నెయ్యి అని పేరు పెట్టారు. రోజుకు 4లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సడలించారు.

2లో



# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

2లో

- త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష

# తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో సీఎం రేవంత్ రెడ్డి గారు మాదిగలకు ఒక సీటు ఇవ్వాలి

**●తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని పాటించాలి**

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 4

ఎం ఆర్ పి ఎస్. ఎం ఎస్ పి ఎల్లారెడ్డిపేట్ వీర్నపల్లి ఉమ్మడి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్లారెడ్డిపేటలో ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వీర్నపల్లి మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతశీ అన్నఅధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో ఎం ఎస్ పిజిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూఈనెల మొదటి వారంతో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగల ఒకటి ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్న డిమాండ్ చేస్తున్నాం2024 లో జరిగిన పార్లమెంట్ఎన్నికలలో మూడు ఎస్సి రిజర్వుడు లోకసభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ



ఒకటి కూడా మాదిగలకు కేటాయించలేదు మాకు లోకసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం మాదిగలు అయితే ఆ మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసింది అని తెలియజేస్తున్నాం ప్రస్తుతం రాజ్యసభలోనైనా మాదిగలకు సీటు కేటాయించాలని లేకపోతే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించడం జరుగుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సామాజిక న్యాయం కాపాడే అవకాశం వచ్చిందని మాదిగల తరపున గుర్తు చేస్తున్నాంఇప్పటికే లోకసభ లో ఏడుగురు రెడ్లు ఉన్నా కూడా రేపు రాజ్యసభకు కూడా పోటీ పడుతున్నారు ఖాళీ అయ్యే రెండిట్లో ఒకటి మాదిగలకు ఇచ్చి రెండోది ఎవరికి ఇచ్చుకున్నా మాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాంఈ కార్యక్రమంలోవద్లూరి రాజాం మాదిగ ఎం ఎస్ పి వీర్నపల్లి మండల అధ్యక్షులుతాటి పెల్లి నరసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డిపేట మండల ఉపాధ్యక్షులుబి రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ వీర్నపల్లి ఉపాధ్యక్షులుసీనియర్ దేవదాసు మాదిగ నాయకులుమల్లారం రాజయ్య మాదిగముక్క మధు మాదిగజాల పెల్లి దేవయ్య మాదిగకత్తెరపాక అశోక్ మాదిగశంకర్ మాదిగశ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

ఇట్లు

కానాపురం లక్ష్మణ్ మాదిగ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ పి

గత రాశి భగవంతు మాదిగ

# చింతపల్లిలో శ్రీ షిరిడి సాయి సన్నిధిలో లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి దర్శనం

చింతపల్లి, మార్చి 4:
జనసముద్రం న్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి సన్నిధిలో స్వామివారిని రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయిబాబా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ రాజశేఖర్ రెడ్డి స్వామివారి సన్నిధిలో గోమాత పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కొంతసేపు ధ్యానం చేసి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సమాజంలో న్యాయం, ధర్మం నిలవాలని ప్రార్థించినట్లు



తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి చిత్రపటం ,తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కమిటీ సభ్యులు వివరాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో షిరిడి సాయిసేవా సమితి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ కమిటీ సభ్యులు తడకమళ్ళ శీను ,కుంభం పుల్లారెడ్డి, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. జస్టిస్ రాజశేఖర్ రెడ్డి సందర్శనతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది.

# యూరియా యాప్‌పై రైతులకు అవగాహన సదస్సు -- యాప్ రైతులకు మేలు చేస్తుంది

**●వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు**

ఎల్కతుర్తి, మార్చి 04 (జనసముద్రం)

దండేపల్లి గ్రామంలో రైతులకు యూరియా యాప్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా యాప్ రైతులకు సులభంగా, సౌకర్యవంతంగా ఉపయోగపడే విధంగా రూపొందించబడిందని తెలిపారు. రైతులు సిఫారసు చేసిన మోతాదుకు మించి యూరియా వాడటం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు



భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఎరువులు, పురుగుమందులు అధికంగా వాడటం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయని, పంజాబ్ రాష్ట్రం తరహాలో క్యాన్సర్ వంటి వ్యాధులు పెరిగే అవకాశముందని హెచ్చరించారు.రైతులు ఆర్గానిక్ వ్యవసాయం వైపు మళ్లాలని సూచిస్తూ, ఎల్కతుర్తి మండలంలోని జిలుగుల క్లస్టర్ గ్రామంలో 125 మంది రైతులను ఎంపిక చేసి సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌కు రైతులను ఎంపిక చేసి ఆర్గానిక్ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. భూసారం పెంచేందుకు జీలుగ, పెసర వంటి పంటలను పండించి పొలంలో దున్నాలని, వరి కోత అనంతరం కొయ్య కాల్చకూడదని సూచించారు. ప్రతి క్లస్టర్‌కు భూసార కిట్లు సరఫరా చేసి రైతులకు అందుబాటులో ఉంచుతామని, భూసార పరీక్షలు చేయించుకుని తగిన మోతాదులోనే ఎరువులు వాడాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పున్నం చందర్, జక్కుల బాబు, దండేపల్లి గ్రామ సర్పంచ్ గోలిపెల్లి సంపత్, ఉపసర్పంచ్ శనిగరపు సందీప్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో రైతులు మరియు గ్రామస్తులు హాజరయ్యారు.

# తీదేడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

చింతపల్లి, మార్చి 4:
జనసముద్రంన్యూస్ ప్రతినిధి

చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, జీవితంలో ఎన్నో సమస్యలతో బాధపడుతూ ఏ పాపం చేసాము అని ఆవేదన చెందే వారు చాలామందే ఉన్నారని పేర్కొన్నారు. ఒకవేళ పాపకర్మలు ఉన్నా, లేకపోయినా, శివునికి అభిషేకం చేయడం ద్వారా పాప విముక్తి కలుగుతుందని తెలిపారు. శివుడు ఐశ్వర్యకారకుడు,



భక్తుల జీవితాల్లోని ఆటంకాలను తొలగించి సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ వ్రతాలు, గండదీపాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్టపైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొని, స్వామివారి నామస్మరణతో మార్మోగుతోంది. ఈ కార్యక్రమంలో




మాజీ ఉపసర్పంచులు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధరణిపతి రమణారావు, మాజీ పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, ఆలయ పురోహితులు సురభి ప్రభాకర్ శర్మ, గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్, మద్రు పవన్ కుమార్, రెడ్డి పరమేష్ ముదిరాజ్, ఉడుత శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో చిక్కుకున్న ఎల్కతుర్తి వాసి -- విమానాల రాకపోకల అంతరాయంతో కుటుంబ సభ్యుల ఆందోళన

**●సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి సహాయం చేయాలి**

ఎల్కతుర్తి, మార్చి 04 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన బోంకూరి యాదగిరి ప్రైవేట్ కంపెనీ పనుల నిమిత్తం దుబాయ్ కి వెళ్లగా, ప్రస్తుతం ఇరాన్‌కు సంబంధించిన అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో విమాన రాకపోకల్లో అంతరాయం



ఏర్పడింది. ఈ కారణంగా ఆయన గత నాలుగు రోజులుగా దుబాయిలోనే ఉండి పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విమాన సర్వీసులు సక్రమంగా నడవకపోవడంతో స్వదేశానికి తిరిగి రావడంలో ఆలస్యం జరుగుతోందని వారు వెల్లడించారు. ప్రస్తుతం యాదగిరి సురక్షితంగానే ఉన్నారని సమాచారం ఉన్నప్పటికీ, విమానాల రద్దు మరియు మార్పులతో ఎప్పుడు తిరిగి వస్తారన్న విషయంలో స్పష్టత లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి అవసరమైన సహాయం అందించాలనీ, విదేశాల్లో ఇలాంటి పరిస్థితుల్లో చిక్కుకున్న వారికి తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# యువతకు వాలీబాల్ కిట్ అందించిన సర్పంచ్ ఎన్నిక ఉషారాణి.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామ పంచాయతీ మంగళచలక గ్రామ యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తూ బుధవారం చింతిర్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఉషారాణి వాలిబాల్ కిట్ అందించారు. యువత మంచి మార్గము లో వెళ్లాలని క్రీడాలు ఆడడం వల్ల శారీరక దృడత్వంనీ పెంపొందించటానికి ఆరోగ్యంగా ఉండటానికి , మానసిక ఉల్లాసం పెంపొందించడానికి, మనిషి లైఫ్ టైమ్ తిరగడానికి, క్రీడలు దోహత పడతాయి అని తెలిపారు. అలాగే క్రీడా రంగంలోనే కాకుండా చదువు లో ఉద్యోగాల్లో వ్యాపార రంగంలో వ్యవసాయంలో రాణించాలి అని



యువత రేపటి సమాజానికి భవిషత్తు అని సర్పంచ్ తెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీటీసీ ఏనిక రవి, వార్డు మెంబర్ కాక. రమేష్ , ఇందిరమ్మ కమిటీ మెంబర్ కుంజ. నాగేశ్వరావు , కాంగ్రెస్ నాయకులు కుప్పి. శ్రీను, కణితి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులు జీవితాలను తీర్చిదిద్దుతుంది.

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

బుధవారం ఆమనగల్ మున్సిపల్ పరిధిలో జిల్లా బాలికల ఉన్నంత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థినిలకు ఆమనగల్ శివశక్తి యూత్ ఆధ్వర్యంలో 120 పరీక్ష ప్యాడ్ లను అందజేయడం జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినీలు మొదటి ర్యాంకు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరుని తేవాలని అన్నారు. విద్యా విషయంలో ఎటువంటి సమస్యలు వచ్చిన మేమున్నామని విద్యార్థులకు మనోధైర్యాన్ని



తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో శివశక్తి యూత్ కమిటీ సభ్యులు ఎంగిలి శ్రీధర్, జజ్జాల నవీన్,గుండ్రాతి కుమార్ గౌడ్, జటావత్ తరుణ్,గుద్దేటి శివ, జటావత్ అరుణ్, గుద్దేటి శివ, సందర్శగౌడ్, సూర్య ప్రకాష్, కార్తీక్ గౌడ్, మణికంఠ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి” వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న... ఉప సర్పంచ్ గాండ్ల సురేష్..

జనసముద్రం న్యూస్ భద్రాద్రి
కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలం, శివలింగాపురం గ్రామంలో గల అత్యంత పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుక అత్యంత ఘనంగా, వైభవంగా కమిటీ వారు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు పాతూరి వెంకన్న, కందిమల్ల రామయ్య, ఎల్ఐసి ఏజెంట్ గాండ్ల



మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమటం కృష్ణయ్య కుటుంబాన్ని ఓదార్చిన కల్వకుర్తి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 4

వెల్దండ మండలం కమటోని పెల్లి గ్రామస్తులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కమటం కృష్ణయ్య అనారోగ్యంతో మృతి. నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,జోగు వీరయ్య,సురేందర్ తదితరులు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చి 4

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి బాబు నరసవ్వ (బుజ్జవ్వ)లు ఇరువురు భార్యభర్తలు ఇటీవల అనారోగ్యంతో ఇద్దరు భార్యాభర్తలు మరణించగా వారి పిల్లలైనా మమత స్వప్న శ్వేత సిందుజలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు తనవంతు సహాయంగా ఆర్థిక సాయం అందించారు అలాగే వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు సర్పంచులు నాగరాజు స్వామి అరవింద్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి రామ్మోహనరావు





భూమారెడ్డి కాశవేని మహేష్ వంగల శ్రీనివాస్ కాశవేని మహేష్ బాబు సుమన్ రవి శ్రీనివాస్ అన్వేష్ రంజిత్ పర్షరాములు గణేష్ నాగరాజు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి.

**●పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం.**
**జిల్లా కలెక్టర్ అంకిత్.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ముందుగా జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శు భ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (ూతీతీఱజవ ూశ్రీఱజవ) అరేయ్ అలైవ్ కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు-- విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.

మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.

మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.

మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .

మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.

మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు.

వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నలిని, ఆర్ అండ్ బి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ శ్రీలత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి మందుల తయారీ సమయంలో జరిగిన ప్రమాదంలో మరణించిన ప్రతి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం నుంచి రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్ చేశారు

జన సముద్రం న్యూస్ మార్చి 4 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి







హుజూర్నగర్‌లో హోలీ పండుగ సందర్భంగా కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని వేట్లపాలెం సమీపంలో పంట పొలాల మధ్య "సూర్య శ్రీ ఫైర్‌వర్క్స్" పేరుతో కొన్నేళ్లుగా దీపావళి మందులు తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 28న జరిగిన భారీ పేలుడు ప్రమాదంలో 23 మంది పైగా కార్మికులు మృతి చెందినట్లు ఆయన అన్నారు.

ఈ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి స్వయంగా ఘటనాస్థలికి వెళ్లడం, మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించడం, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడాన్ని ఆయన అభినందించారు.

ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ఉండాలంటే అధికారులు పరిశ్రమల్లో కార్మికులకు అన్ని భద్రతా ఏర్పాట్లు ఉన్నాయో లేదో పరిశీలించి తర్వాతే అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ప్రమాదం జరిగిన పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకుని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

హోలీ పండుగ సందర్భంగా కార్మికులతో కలిసి రంగులు చల్లుకుంటూ వేడుకలు నిర్వహించారు.

అలాగే ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి హుజూర్నగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారని ప్రచారం జరుగుతోందని చెప్పారు. మొదటగా కాల్వ పక్కన, రోడ్ల పక్కన నివసిస్తున్న వారికి ఇళు కేటాయించేటప్పుడు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో వెంకన్న, నాగరాజు, శ్రీను, రాంబాబు, రాజేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తది కొట్టం పాతది వదలం

జన సముద్రం తాడ్వాయి మండల ప్రతినిధి దుబాసి సుధాకర్



కొత్త పోడు ను కొట్టవద్దు , పాత భూమిని సాగు చేసుకోవాలనే నినాదంతోనే ముందుకు పోతున్నాము....

ఆదివాసి పోడు భూముల బాధిత రైతులు మాట్లాడుతూ.....

మేము గత 30 ఏండ్లుగా కాల్వపల్లి గ్రామంలోనే 40 కుటుంబాలు గా నివసిస్తూ ఉన్నాము .

2004 నుండి ఇప్పటి వరకు మేము భూమిని సాగు చేసుకుంటున్నాము....

2001 నుండి జూ2003 సంవత్సరంలోనే పోడు కొట్టుకున్నాము...

మేము పోడు భూమి కొట్టుకొని 25 సంవత్సరాలు అయినప్పటికీ మాపై ఎప్పుడు కూడ ఇలా జేసిబీలు పట్టుకొని మాపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యానికి రాలేదు....

ఫారెస్ట్ అధికారులు ఎందుకు ఇంత దారుణానికి ఒడిగడుతున్నారో మాకు అర్థమయితలేదు..

2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పారు కానీ దురదృష్టవాత్తు రాజశేఖర్ రెడ్డి గారు మృతి చెందడం జరిగింది....

ఆ తర్వాత వచ్చిన దీ=ూ ప్రభుత్వం 10 సంవత్సరాలు పట్టించుకోలేదు..

గత అసంబ్లీ 2018 సంవత్సరంలో మాకు మంత్రి వర్యులు సీతక్క గారు పోడు భూముల కు పట్టాలు ఇస్తానని చెప్పారు....

మంత్రి సీతక్క గారు కూడ కొత్తగా అడవిని కొట్టరాదని చెప్పారు అక్క చెప్పినట్టుగానే. మేము కొత్తగా అడవిని కొట్టలేదు పాత భూమిని మాత్రమె సాగు చేసుకుంటున్నాము. కానీ ఇప్పుడు ఫారెస్ట్ అధికారులకు ఆదివాసులు అంటే ఎందుకంత చులకన ?

ఫారెస్ట్ అధికారులు మాపై అనవసరంగా దాడులు చేస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ చాలా ఇబ్బంది పెడుతున్నారు. చిన్న పిల్లలు ఆడవాళ్లు ముసలి వాళ్ళు ఉన్నారు అని చూడకవుండా కర్రలు తో నెత్తివేస్తూ బాగా ఇబంది చేస్తున్నారు

మాపై దయతలచి మంత్రి వర్యులు సీతక్క గారు ఇప్పటికైనా మాకు పోడు భూముల కు పట్టాలు ఇచ్చి మమ్మల్ని కాపాడాలని వేడు కుంటున్నాము.....

# దివ్య క్షేత్రం భద్రాద్రిలో అంగ రంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ సీతారామ కళ్యాణం, శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాల సంబరాలు.

జన సముద్రం న్యూస్ మార్చి 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.







భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో మార్చి 27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామ నవమి, శ్రీ సీతారాముల పట్టాభిషేక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పెళ్లి పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్యేక పూజలు చేసి పసుపు కొమ్ములను దంచి కళ్యాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తరువాత నిత్య కళ్యాణ మండపంలో స్వామివారికి డోలోత్సవం, వసంతోత్సవం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలపడానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు స్థానిక సర్పంచ్ పునె0. కృష్ణ ఆలయ అర్చకుల దంపతులు, రామాలయం ఈవో దామోదర్ రావు దంపతులు పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తలంబ్రాల కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. హోలీ పూర్ణిమ కృష్ణ పాద్యమి బుధవారం భక్తుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. శ్రీరామచంద్రుని పెండ్లి కుమారునిగా అలంకరించారు అధిక సంఖ్యలో హాజరైన భక్తులు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ పెద్ద ఎత్తున శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని భక్తి శ్రద్ధలతో ప్రార్థించారు.

# వీరనారాయణపురం పొదుపు సంఘ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఎల్కతుర్తి 04 మార్చి (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సిద్ధాంతి సంతోష్ (3-5/328), వీరాంజనేయ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా కొన సాగుతూఅనారోగ్య కారణాలతో మర ణించిన విషయం తెలిసిందే. మరణంతో కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో, సంఘ నిబంధనల ప్రకారం నామినీ అయిన సిద్ధాంతి సాయి ప్రియకు సామూహిక బీమా లబ్ధి రూ. 35,000, అభయనిధి క్లెయిమ్ రూ. 10,000, వ్యక్తిగత పొదుపులు రూ. 5,300, బోనస్ రూ. 618 కలిపిమొత్తంరూ.50,918లను అందజేశారు. ఈ మొత్తాన్ని సమితి అధ్యక్షులు కాగితాల నాగేశ్వర్, సమితి ఘనకులు హింగే రాజు, సంఘ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ చేతుల మీదుగా పాలకవర్గ సభ్యులు మరియు సంఘ ఘనకులు చదిరం రమేష్ సమక్షంలో నామినీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ ప్రతి నిధులు మాట్లాడుతూ, సభ్యుల కుటుంబాలకు ఇలాంటి సమయంలో సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు.

## ఓసి ఫోర్ దుర్గా కంపెనీ సూపర్వైజర్ నిర్వాకంతో రోడ్డున పడుతున్న కార్మిక కుటుంబాలు...

- సూపర్వైజర్ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ వేధిస్తున్నాడు కార్మికుల ఆవేదన...
- దుర్గా కంపెనీ బ్లాస్టింగ్ తో చచ్చేలా ఉన్నామని స్థానికులు ఆరోపణ...
- అనేక రకాల జబ్బులతో ఆసుపత్రి పాలవుతున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు....
- సింగరేణి యాజమాన్యం దుర్గా కంపెనీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- సింగరేణి కంపెనీ వెంటనే పని కల్పించాలి.
- సింగరేణి కంపెనీలోనీ ఓసి ఫోర్ దుర్గ కంపెనీలో ఫిట్నెస్ సరైన అనుమతులు లేని లారీలు తిరుగుతున్న చర్యలు తీసుకొని రవాణా శాఖ అధికారులు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు ఓసి ఫోర్ దుర్గ కంపెనీలో యాజమాన్యం ప్రవర్తించే తీరు సరిగా లేదని కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. డ్యూటీలు కల్పించకుండా కార్మికులను వేధిస్తూ వారి కుటుంబాలను రోడ్డున పడేవిధంగా ప్రవర్తిస్తున్నారని దుర్గా కంపెనీ యాజమాన్యంపై పూర్తి అసంతృప్తితో కార్మికులు ఉన్నారు. రోజు పనిచేసే కార్మికుడికి అనారోగ్యం కారణంగా ఒక్కరోజు డ్యూటీ మానేస్తే ఇక ఆ కార్మికుడి వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దుర్గా కంపెనీ సూపర్వైజర్ వేధింపులకు గురి చేస్తున్నాడని



ఆవేదన చెందుతున్నారు కార్మికులు. సదరు సూపర్వైజర్ కార్మికులను చాలా చిన్నచూపుతో చూస్తూ మీకు డ్యూటీ ఇవ్వను మీకు దిక్కు ఉన్న కాడ చెప్పుకోండి అని హుకుం జారీ చేయడం దుర్గా కంపెనీలో నిరంకుశ పోకడలు ఎక్కువయ్యాయని కార్మికుడి స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలిగిస్తున్న సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలని సింగరేణి కంపెనీ యాజమాన్యాన్ని బాధిత కార్మికుల కోరుతున్నారు. మరో పక్క ఓసి ఫోర్ దుర్గా కంపెనీలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందిని కూడా చాలా తీవ్రంగా వేధిస్తున్నాడని ఆరోపణలు కనిపిస్తున్నాయి. గేట్ వద్దకు ఎవరు వచ్చినా నాకు తెలపాలని నా పర్మిషన్ లేకుండా ప్రోటోకాల్ అధికారులు నాయకులు వచ్చిన పంపించకూడదని హెచ్చరికలు జారీ చేస్తున్నాడని అసలు అతనికి లేని అధికారాలతో ఎలా చలాయిస్తున్నాడని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూపర్వైజర్ పని మాని దుర్గ కంపెనీలో పెత్తనం చెలాయిస్తున్న సదరు సూపర్వైజర్ పై దుర్గా కంపెనీ యాజమాన్యం సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.

లేబర్ చట్టాలను దుర్గా కంపెనీలో అమలు చేయకపోగా కనీసం అందులో పని చేసే కార్మికులకు సరిగ్గా డ్యూటీలు కల్పించకుండా మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారని, మాకు డ్యూటీలు కల్పించకపోవడంతో పిల్లాపాపలతో రోడ్డున పడి చావే శరణ్యం కార్మికులు మనోవేదనకు గురవుతున్నారు. మరోపక్క ఓసి ఫోర్ దుర్గా కంపెనీ చేసే బ్లాస్టింగ్ ల వల్ల చుట్టుపక్కల ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధితో పాటు గుండె సమస్యలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద శబ్దాలతో ఇళ్ల పైకప్పు పెచ్చులు మీద పడుతున్నాయని భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓసి ఫోర్ దుర్గా కంపెనీ గుండ వెళ్లే లారీల ద్వారా వచ్చే దుమ్ము దూళి పొగ పీల్చుతూ చచ్చేలా ఉన్నామని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకొని, మా ప్రాణాలు కాపాడాలని ఓసి ఫోర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సింగరేణి, దుర్గా కంపెనీ బొగ్గును బి టి పి ఎస్ కంపెనీకి తరలించే లారీలు అతివేగంగా రోడ్లపై ప్రయాణిస్తున్నడంతో, ప్రమాదాలు చోటుచేసుకొని సామాన్య ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని అతివేగంగా ప్రయాణిస్తున్న లారీలపై రవాణా శాఖ చర్యలు తీసుకోవాలని సరైన పత్రాలు లేకుండా ఫర్మిట్, ఫిట్నెస్ లేని వాహనాలు దుర్గా కంపెనీ బొగ్గును తరలించేందుకు ఉపయోగిస్తున్నారని, సంబంధిత రవాణా శాఖ దృష్టి సారించి దుర్గా కంపెనీ బొగ్గ లారీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సింగరేణి యాజమాన్యం దుర్గ కంపెనీ మణుగూరు చుట్టుపక్కల గ్రామాల్లో ఓసి ద్వారా బొగ్గుని వెలికితీస్తూ చుట్టుపక్కల గ్రామాలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కానీ ఓ సి ఫోర్ దుర్గ కంపెనీలో అన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్న మాకు డ్యూటీలు కల్పించడంలో దుర్గా కంపెనీ నిర్లక్ష్యం వహిస్తుందని దుర్గా కంపెనీలో కొందరు సూపర్వైజర్లు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు పని కల్పించే విధంగా దుర్గా కంపెనీ యాజమాన్యం పై సింగరేణి కంపెనీ చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దుర్గా కంపెనీ ద్వారా నష్టపోయిన చుట్టుపక్కల గ్రామాలకు గతంలో పని కల్పించారని , ప్రస్తుతం సూపర్వైజర్ పెత్తనంతో పనిలో నుంచి తీసేయడంతో పని దొరక్క పస్తులు ఉంటున్నామని వెంటనే సింగరేణి యాజమాన్యం చుట్టుపక్కల గ్రామాల అర్హత ఉన్న వారికి పని కల్పించాలని వారు సింగరేణి కంపెనీ డిమాండ్ చేస్తున్నారు. దుర్గా కంపెనీ లో నేనే రాజు నేనే మంత్రి అనే తీరుగా వ్యవహరిస్తున్న సూపర్వైజర్ పై సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని మాకు పని కల్పించాలని కార్మికులు కోరుతున్నారు.

# ఎల్కతుర్తి లో హిట్ అండ్ రన్ సంఘటన

- తీవ్రంగా గాయపడిన రింగుల వ్యాపారి

**ఎల్కతుర్తి మార్చి 04 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం నుండి ముల్కనూర్ రోడ్డులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం, వేగంగా వెళ్తున్న కారు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయన రింగుల వ్యాపారం చేసుకుంటూ జీవనం





కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వెంకటేశ్వర్లును ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కారు ఆగకుండా వెళ్లిపోయిన నేపథ్యంలో హిట్ అండ్ రన్ కేసుగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ముల్కనూర్ రోడ్డులో తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎం.డి. గౌసుద్దీన్ రిటైర్ ఏఆర్ కానిస్టేబుల్ మృతి -- పోలీసు విభాగంలో తీవ్ర విషాదం

**ఎల్కతుర్తి, మార్చి 4 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా లోని ఎల్కతుర్తి మండల కేంద్రానికి సమీపంలోని సూరారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) కానిస్టేబుల్ ఎం.డి. గౌసుద్దీన్ అనారోగ్య కారణాల వల్ల బుధవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో మృతిచెందారు. ఆయన మృతి వార్త పోలీసు విభాగంలోనే కాకుండా స్వగ్రామంలోనూ తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గౌసుద్దీన్ విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీకి ప్రతీకగా నిలిచారు. పోలీసు శాఖలో చేరినప్పటి నుంచి అనేక ప్రాంతాల్లో సేవలందించారు.



హెడ్‌క్వార్టర్స్‌లో పలు సంవత్సరాలు పనిచేసి తన విధేయతను చాటుకున్నారు. అదేవిధంగా ఏటూర్ నాగారం, కాజీపేట, ములుగు, వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లలో కూడా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. సేవలో ఉన్న సమయంలో ప్రజలతో సౌహార్ధపూర్వకంగా మెలిగి, సహచర సిబ్బందితో అనుబంధం పెంచుకున్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటుగా మారింది. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు గ్రామస్థులు ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. గౌసుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని స్థానికులు ప్రార్థిస్తున్నారు.

## కృష్ణారెడ్డి ఆధ్వర్యంలోమున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గారికి ఘన సన్మానం

**జన సముద్రం న్యూస్ మార్చి 4 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**

జైలక్ష్మీనరసింహస్వామి వారికి జై ఈరోజు మున్సిపల్ గౌరవ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ గారిని కలిసి ఆహ్వానించడం జరిగినది 6 /3/ 2025 శుక్రవారం ఉదయము శ్రీ పడిగరాయి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన చైర్మన్ వైస్ చైర్మన్ ఫ్లోర్ లీడర్ మరియు కౌన్సిలర్ లను మరియు హుజూర్నగర్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గెల్లీ రవి గారిని వేద





ఆశీర్వచనము కొరకు ఆహ్వానించడం జరిగిందని అధ్యక్షులు కృష్ణారెడ్డి గారు సెక్రెటరీ వెంకటేశ్వర్లు గారు కోశాధికారి వెంకట్ రెడ్డి గారు పోలిశెట్టి వెంకటేశ్వర్లు గారు మరియు నాగరాజు గారు శ్రీనివాస్ గారు వెంకట్ రెడ్డి గారు పాల్గొన్నారు

# అధైర్య పడవద్దు ఆదుకుంటాం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 5**

కుత్బుల్లాపూర్ పరిధిలో బాచుపల్లి ప్రధాన రహదారిలోని కేజీఆర్ కన్వెన్షన్ వద్ద గల బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన గల ఫర్నిచర్ దుకాణాలలో అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డ ఫర్నిచర్ షాప్ బాధితులను, సంఘటన స్థలాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పరామర్శించి బాధితులను ఓదార్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జీవనోపాధి కోసం చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటుచేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న వీరికి ఇలాంటి ఆకస్మాత్తు ప్రమాదాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని కలిగించాయని, జిల్లా ఉన్నతాధికారులతో ఘటనపై చర్చించి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి వారిని అందుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్, గాజుల సుజాత, స్థానిక నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, ప్రదీప్, వైఎస్, కురుమూర్తి, అంజన్ కుమార్, రవీందర్ బాబు, జయరాజ్, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, క్రిష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు ప్రధాన పాత్ర పోషించాలి,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 4:**

గ్రామపంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యులు ప్రధాన పాత్ర పోషించాలని, ప్రజలు ఓటు వేసి గెలిపించి, వారి యొక్క సమస్యలను సర్పంచి దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని, మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు అన్నారు, జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండో విడత గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతులు బుధవారం రోజున ప్రారంభించారు, జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, మాట్లాడుతూ శిక్షణ తరగతులలో వార్డు సభ్యులకు, గ్రామపంచాయతీ లో వార్డు సభ్యుల పాత్ర, అనేక విషయాలపై నాలుగు రోజులపాటు స్థానిక సంస్థల నిపుణుల చేత శిక్షణ ప్రభుత్వం ఇప్పిస్తున్నట్టు, ప్రతి ఒక్కరూ హాజరై ఆహ్వాన పెంచుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హోలీ వేడుకలు.






**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హోలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజును ఆహ్వానించారు. అక్కడ అధికారులు,సిబ్బంది రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఎస్పీతో కలిసి అధికారులంతా హేమచంద్రాపురం నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు. జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది హెడ్ క్వార్టర్స్ నందు ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు మరియు సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవ సభను జయప్రదం చేయండి

**పి.ఓ.డబ్ల్యు పోస్టర్ ఆవిష్కరణ**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ మార్చ్ 4**

మహబూబాబాద్ జిల్లా లో శ్రామిక మహిళల ఉపాధి పై మోడీ ప్రభుత్వం జరుపుతున్న దాడికి వ్యతిరేకంగా మార్చి 1నుండి 8 వరకు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాలను గ్రామ,గ్రామాన విజయవంతంగా జరపాలని, మార్చి 7 న జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో జరిగే సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రగతిశీల




మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గుజ్జు కృష్ణవేణి పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం పోస్టర్ ఆవిష్కరణ పి.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు గుజ్జు కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల పై పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్మించాలని అన్నారు. మహిళా లోకం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకులు మంద పద్మ, సామ రజిత, మునిత, జ్యోతి, అనుష, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 4

మహబూబాబాద్

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, అన్ని విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ముందుకు సాగాలని, పిల్లలకు అందించే సౌకర్యాలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు.అనంతరం తరగతి గదులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు, డైట్ మెనూ,తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.రానున్న పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే



విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని, గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇప్పటికే వారికి కేటాయించిన విద్యా సంస్థలలో తనిఖీలు నిర్వహించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వసతిగృహాలు, విద్యా సంస్థల నివేదికలు సమర్పించాలని



సూచించారు.కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్, స్పెషల్ అధికారినీ సోమలక్ష్మిని పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, స్థానిక తహసిల్దార్ వివేక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి



**పట్టణంలోని ఉన్నత పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసిన. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 4

బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని మహాత్మ



జ్యోతిరావు పూలే పాఠశాల గుమ్ముడూరు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కంకర బోర్డు, లను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, తో కలిసి తనిఖీ చేశారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించి, నిత్యం పరిశుభ్రముగా ఉంచుకోవాలని, సిబ్బందికి తెలియజేశారు, రానున్న పరీక్షల నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు,పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి విద్యా సమర్థ్యాలను ఆయన పరిశీలించారు,

# అల్ప మోడల్ స్కూల్లో ఘనంగా హోలీ సంబరాలు

జనసముద్రం న్యూస్ మార్చి 04: డిండి :-
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఆల్ఫా మోడల్ పాఠశాలలో బుధవారం ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించడం జరిగింది.
విద్యార్థులు,ఉపాధ్యాయులు ఒకరికొకరు రంగులు పులుముకొని సరదాగా, సంతోషంగా హోలీ వేడుకను జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ హోలీ పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్,సినీ,లింగమయ్య,భార్గవి, మహర్జన,పూజ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం 22వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలో పాల్గొన్న మైనంపల్లి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 04
మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్, అనంత సరస్వతి నగర్ నందు వెలసిన శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం 22వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.?ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథి మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు, ?నక్క ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర సీనియర్ నాయకులు మన్మోహన్ రావు,



కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకట్ రెడ్డి.వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ రావు, వినోద్, సతీష్, కపిలేశ్వర్, సంపత్ గౌడ్, ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ కార్యకర్తలు.?నాయకులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.?అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు.
?స్థానిక భక్తులు మరియు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా హోలీ వేడుకలు,





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 4:
భీమారం మండల వ్యాప్తంగా బుధవారం రోజున హోలీని వేడుకలను యువత పెద్ద ఎత్తున నిర్వహించారు, భీమారం మండల కేంద్రంలో ఈగల్ యూత్ ఆధ్వర్యంలో డీజే, సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం ఏర్పడింది, మండల వ్యాప్తంగా జరిగిన హోలీ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సంతోషంగా గడిపారు

# సంగారెడ్డిలో హోలీ సంబరాల్లో పాల్గొన్న తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి)

సంగారెడ్డి నియోజక వర్గం
రంగుల పండుగ హోలీ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన హోలీ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. స్థానిక యువకులు, పార్టీ శ్రేణులు, మహిళలు, అభిమానులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయన రాకతో వేడుకలకు మరింత ఉత్సాహం నిండింది. పలు కాలనీలలో తిరుగుతూ ప్రజలతో మమేకమైన జగ్గారెడ్డి చిన్నారులతో కలిసి రంగులాడుతూ పండుగ సందేశాన్ని అందించారు. పెద్దలు, యువతతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. హోలీ పండుగ సమాజంలో ఐక్యతను, స్నేహాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన వేడుక అని పేర్కొన్నారు. భేదాభిప్రాయాలను మరచి అందరూ ఒకటిగా ఉండాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, "హోలీ పండుగ మన హృదయాలను రంగులతో నింపే ఆనందోత్సవం. మన మధ్య ఉన్న విభేదాలను తొలగించి ప్రేమ, సౌహార్దం, ఐక్యతను బలోపేతం చేసే మహత్తర సందేశాన్ని ఈ పండుగ



అందిస్తుంది. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొని ప్రతి కుటుంబం సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.
యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ప్రతి పండుగను సామాజిక చైతన్యానికి వేదికగా మార్చుకోవాలని, ప్రజల మధ్య సాన్నిహిత్యం పెంచుకోవాలని ఆకాంక్షించారు.
ఈ హోలీ వేడుకల్లో కాలనీ కమిటీ సభ్యులు, యువ నాయకులు, మహిళలు, పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంగుల మధ్య నవ్వులు, పాటలు, స్నేహపూర్వక సంభాషణలతో సంగారెడ్డి పట్టణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.



చివరగా తూర్పు జయప్రకాశ్ రెడ్డి సంగారెడ్డి ప్రజలందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, ఐక్యతను తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఎంపీ రఘునందన్ రావు కలసిన చేగుంట నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు మధు

చేగుంట మండలంలోని చేగుంట పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు మియాపురం మధు ఎంపీ రఘునందన్ రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.నాయి బ్రాహ్మణ సంఘం కు 330 సర్వే నెంబర్లు మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాకు స్థలం ఇవ్వమని చేగుంట ఎమ్మార్వో చెప్పడం జరిగింది. చేగుంట ఎమ్మార్వో 330 సర్వే నెంబర్ లో స్థల సేకరణ చేసి ఆర్డిఓ కి అనంతరం కలెక్టర్ కి పంపడం జరిగినది ఇప్పుడు కలెక్టర్ దగ్గర మా స్థలం ఫైల్ అక్కడ ఉన్నది. మా యందుదయ తలచి మాకు ప్రోసిడింగ్ కాపీ ఇప్పించగలరని ఎంపీ రఘునందన్ రావుని కోరడం జరిగినది. ఎంపీ రఘునందన్ రావు స్పందించి త్వరలోనే మీకు స్థలం సంబంధించిన ప్రోసిడింగ్ కాపీని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

# జి.చంద్రశేఖర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

సీతాఫల్మండి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.చంద్రశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకొని, మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్, యూత్ ఐకాన్ టి.రామేశ్వరరావు గౌడ్, జి.చంద్రశేఖర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు రాజు సుందర్, మహాత్మ చారి, మర్రిపల్లి రవి, నవీన్ చారి,బాలాజీ, పింకీ బాయ్, కిరణ్, వినోద్, రాజేష్, కిరణ్ కుమార్, పవన్, అజ్గర్ అలీ, సద్దాం, జియా బాయ్, పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# సర్పంచ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామం లో బుధవారం నిర్వహించిన హోలీ నిరహించి సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,పాల్గొని గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు
ఈ కార్యక్రమంలో గ్రామం లో ఉన్న వివిధ పార్టీల నాయకులు,
కార్యకర్తలు,యువత పాల్గొన్నారు.గ్రామం లో ఉదయం నుంచే యువత, చిన్నారులు గుంపులుగా చేరి రంగులతో సందడిచేసుకుంటు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొందరు నృత్యాలు చేస్తూ ఆనందం పంచుకున్నారు. వీధులన్నీ రంగుల మయం కావడంతో పండగ వాతావరణం నెలకొంది. స్థానికులు పరస్పరం అలైబలై చేసుకోని సఖ్యతను చాటుకున్నారు. పిల్లలు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లిఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా హోలీ వేడుకలుప్రశాంతంగా,ఉత్సాహభరితంగా





కొనసాగాయి. హోలీ పండగను ఆనందంగా, ఐక్యతతో జరుపుకోవడం ద్వారా గ్రామ ప్రజలు సాంఘిక సౌహార్ద్గాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీధర్, ఉపసర్పంచ్ స్వామి వార్డ్ మెంబర్ రమేష్ సదక్ పాషా శ్రీనివాస్ బజరంగ్దాల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు సిద్ధిరములు శేరిపల్లి శ్రీనివాస్ రాజు భాస్కర్ భూషణం అజయ్ కార్తీక్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పెద్ద తేడా లేకుండా జరుపుకునే పండుగ హోలీ


**హోలీ వేడుకలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**



పటాన్చెరువు మండలం చిన్న పెద్ద తేడా లేకుండా సంతోషంగా రంగులు చల్లుకుంటూ జరుపుకునే వేడుక హోలీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.. బుధవారం హోలీ పండుగ సందర్భంగా ఆయన ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు ప్రజలతో కలిసి ఆహ్లాదకర వాతావరణంలో హోలీ జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని తపస్సును భంగపరిచినందుకు కామదేవుడిని శివుడు తన త్రినేత్రంతో బూడిద చేస్తాడు, ఆ తర్వాత కామదేవుని భార్య రతి కోరిక మేరకు శివుడు కామదేవుడిని బ్రతికిస్తాడు, ఈ సంఘటనను గుర్తుచేస్తూ దేశవ్యాప్తంగా హోలీ జరుపుకుంటారని ఆయన తెలిపారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,మార్చి,05,2026

## మదనపల్లి- కర్ణాటక బార్డర్ లో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 మార్చి :-**
మదనపల్లి- కర్ణాటక బార్డర్ లో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు దుర్మరణం చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డాదు.
ప్రమాదం చీకిలబైలు సమీపంలోని కర్ణాటక చెక్ పోస్టు వద్ద జరిగింది. చనిపోయిన వ్యక్తి, గుర్రంకొండ మండలం, మర్రిపాడుకు చెందిన బషీర్ బాష మృతి చెందగా, కారు డ్రైవర్ కోమాలో ఉన్నట్లు రాయల్పాడు ఎస్ఐ రామా తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితున్ని శ్రీనివాసపురంకు తరలించారు.

## అనుమానంతో భార్య చేతులు కోసేసిన భర్త.





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 మార్చి :**
రామసముద్రం లోని పెట్రోల్ బంకు ప్రక్కన నివసిస్తున్న రఫీక్ కు ఇదివరకే పెళ్లై, కొన్ని మనస్పర్థలతో ఇద్దరూ విడిపోయారు. తర్వాత పుంగనూరు కు చెందిన ఆమెను పెద్దల సమక్షంలో మొదటి భార్య అనుమతి తో, ఆస్మా ను రెండవ వివాహం చేసుకున్నారు.
కానీ పెళ్ళైనప్పటి నుంచి వారిరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయని, భార్యాభర్తలు సఖ్యత తో ఉండటం లేదని ఆమె తల్లిదండ్రులు వాపోయారు.
నిన్న రాత్రి మళ్ళీ గొడవ జరిగింది. అదేక్రమంలో ఈరోజు పొద్దున గొడవ ఎక్కువ అవ్వడంతో రఫీక్ భార్యను కొట్టి, ఆమెను రెండు చేతులు పదునైన కత్తి తో గాయపర్చడం జరిగింది.
ఆమెకు తీవ్రగాయాలు అవ్వడంతో చుట్టుపక్కల వాళ్ళు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని, శ్వాసతీసుకోవడంలోఇబ్బంది ఉందని, డాక్టర్లు తెలిపారు.

## ప్రాణాన్ని జెండాలా ఎగరెసిన త్యాగి చంద్రయ్య..!

- వైసీపీ రక్కసిమూకలు రక్తదాహం తీరనది..!
- కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూళన..!
- ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే జూలకంటి ..!




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 04**
తెలుగుదేశం పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ప్రాణాలను సైతం త్యజించిన త్యాగి దివంగత తోట చంద్రయ్య అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఏపీ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లుపై సాగిన చర్చలో ఆయన మాట్లాడారు. 2021 లో మాచర్లలో టీడీపీ ఇంచార్జ్ గా తనను ప్రకటించగానే.., జరిగిన భారీ ర్యాలీ చూసిన వైసీపీ రక్కసి మూకలు ప్రతి మండలంలో పార్టీ నాయకులను చంపేందుకు పథకం రచించాయన్నారు. పిన్నెల్లి సోదర్ల అనుచరులు ఒక పథకం ప్రకారం హత్య చేశారని, తోట చంద్రయ్య పీకపై కత్తిపెట్టినా..
ఎక్కడ భయపడకుండా జై చంద్రబాబు అని ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. చంద్రయ్య మరణం బడుగు బలహీన వర్గాలను ఆలోచింపజేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వారి కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుందన్నారు.

**కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూళన..!**

కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూళనకు దోహదపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి అభిప్రాయపడ్డారు. పల్నాడులో అనాదిగా నెలకొన్న ఫ్యాక్షన్ రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక మార్గాలను అన్వేషిస్తున్నరన్నారు. తోట చంద్రయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ఆయన కుమారుడికి ఉద్యోగం ఇచ్చి, ఫ్యాక్షన్ లో ఊబిలో పడకుండా కాపాడారని ప్రసంశించారు. పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లుకు అసెంబ్లీ, కేబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామమన్నారు. ఈ బిల్లుతో ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకునేందుకు ఏ ఒక్కరూ మొగ్గు చూపరని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చిత్తూరు జిల్లా గంగవరం లో ఘోర రోడ్డు ప్రమాదం





**జనసముద్రం న్యూస్, చిత్తూరు /మదనపల్లి, 04 మార్చి :-**
చిత్తూరు జిల్లా గంగవరం వైయస్సార్ జంక్షన్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంతో వచ్చిన కారు ఆగి ఉన్న లారీ కింద దూసుకెల్లడంతో కారులో ప్రయాణిస్తున్న వారందరూ ఎక్కడకక్కడే మరణించారు. ప్రమాద స్థలం చూసిన వ్యక్తులు కన్నీటి పర్వమయ్యారు. మృతదేహాలను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రులు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.
ఘటనపై రవాణా శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డిస్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని మృతులకుటుంబాలకుప్రకాడసానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## జనసేన నేతపై అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కు ఫిర్యాదు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 మార్చి :-**
మదనపల్లి జనసేన నేత మహేష్ పై మదనపల్లికి చెందిన సుధాకర్ రెడ్డి మరియు మునిరత్నం జిల్లా పోలీస్ కార్యాలయం లో అడిషనల్ ఎస్పి వెంకటాద్రి కి హోటల్ బిల్లు మరియు హత్యలు లక్షల్లో బాకీ ఉన్నట్లు అడిగితే బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు చేసి తమ బాదుగలు ఇప్పించవలసిందిగా మరియు అతని నుండి రక్షణ కల్పించవలసిందిగా బాధితులు కోరుతున్నారు.

## లక్కిరెడ్డిపల్లి నూతన పంచాయతీ కార్యదర్శి గా సుబ్బారెడ్డి బాధ్యతలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**
లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ నందు నూతన పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి పదవీ బాధ్యతలు బుధవారం స్వీకరించారు ఈయన క్రితం వేంపల్లి నందు పనిచేసి బదిలీ మిందల్లా లక్కిరెడ్డిపల్లి కు వచ్చారు గతంలో పనిచేసిన నరసింహులు దీన్నే పాడు గ్రామాల్లో పనిచేస్తూ ఇన్చార్జిగా లక్కిరెడ్డిపల్లె కు పనిచేస్తూ ఉండేవారు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా శక్తివంచన లేకుండా నా వీధిని నిర్వర్తిస్తానని ప్రజల్లో మంచి పేరు సంపాదించుకుంటానని తెలియజేశాడు



## సంపద సృష్టించడం సీఎంచంద్రబాబుకే సాధ్యం-రాజంపేట టీడిపి ఇన్చార్జి చమ్మర్తి జగన్ మోహన్ రాజు

### ఒంటిమిట్టలో స్వచ్ఛ రధాన్ని ఘనంగా ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 4:**
చెత్త నుండి సంపద సూచించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు అన్నారుమండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ ఇంచార్జి చామర్తి జగన్ మోహన్ రాజు 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ**
గత వైసిపి ప్రభుత్వం లో చెత్తకు పన్ను వేసి ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త నుండి సంపద సృష్టించి ప్రజలకు పంపిణీ చేస్తున్నారన్నారు ఒంటిమిట్ట మండల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడిందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని పెంచి, ప్రజల్లో వ్యర్థాల నిర్వహణ అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టారు.ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు, పాత పుస్తకాలు, పేపర్లు, ఇనుము, అల్యూమినియం వంటి పొడి చెత్తను రోడ్లపై పారవేయకుండా 'స్వచ్ఛ రథం'కు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల నుంచి సేకరించిన వ్యర్థాలకు ప్రతిఫలంగా సబ్బులు, షాంపూలు, నూనె




ప్యాకెట్లు, పప్పు దినుసులు, ఉల్లిపాయలు వంటి 17 రకాల నిత్యావసరాలు తక్షణమే పంపిణీ చేస్తామని వివరించారు. "చెత్త తీసుకుని, ఇంటి అవసరాలు తీర్చేస్తాం.గ్రామాలుశుభ్రంగా, పర్యావరణం రక్షణలో అందరూ పాలుపంచుకోవాలి" అని జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ గ్రామాలను మచ్చా శుభ్రంగా మార్చాలని ఆయనప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిఓ డి ఎస్ డబ్ల్యు ఎస్ మైథిలి, ఎంపీడీవో సుజాత, జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, ఒంటిమిట్ట టిడిపి



మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఆలూరి వెంకటసుబ్బయ్య,స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, టిడిపి సీనియర్ నేత అద్వకేట్ రామదాసు, ఎంపీటీసీ సుంకేసుల భాష, కొత్తపల్లి బొబ్బిలిరాయుడు,పత్తిసుబ్బరాయుడు, తుమ్మలకుంట ఈశ్వరయ్య,గఫూర్, మీనుగా వెంకటరమణ దిలీప్ రాయల్ సుబ్బయ్య, రోశయ్య,ఎస్సీ సెల్ నాయకుడు నరసింహులు నాగరాజు శ్రీహరి చింతగింజల సుబ్రమణ్యం బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు,మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో టపాసుల తయారీ, విక్రయాలపై జిల్లా ఎస్పీ ఆంక్షలు

- తనిఖీలు పూర్తయ్యే వరకు బాణసంచా కేంద్రాలను మూసివేయాలి.
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.

**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, మార్చి 04:**
ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా టపాసుల తయారీ కేంద్రాలు, విక్రయశాలలపై తక్షణమే కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనిఖీలు పూర్తయ్యే వరకు జిల్లాలోని అన్ని బాణసంచాకేంద్రాలనుతాత్కాలికంగామూసివేయాలని ఎస్పీ గారు ఆదేశించారు.
సంయుక్త తనిఖీలు.. ముమ్మర నిఘా
జిల్లాలోని మదనపల్లి, రాయచోటి సబ్-డివిజన్ల పరిధిలోరెవెన్యూ,అగ్నిమాపక శాఖల సమన్వయంతో



పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.
ప్రధానంగా కింది అంశాలపై అధికారులు దృష్టి సారించారు..

**లైసెన్సుల పరిశీలన**
"కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (రాజుూూ) నిబంధనల ప్రకారం బాణసంచా నిల్వ కేంద్రాలకు ఖచ్చితంగా లైసెన్స్లు ఉండాలి."
ఎక్స్ప్లోజివ్ రూల్స్, ూజుూూ నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే లైసెన్సులు ఉన్నాయా? లేదా? అని తనిఖీ చేస్తున్నారు.

**భద్రతా ప్రమాణాలు**
గోడౌన్లలో తగినంత ఇసుక, నీరు, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉండాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా 'స్పార్క్-ప్రూఫ్' సిస్టమ్స్ ఉండాలని స్పష్టం చేశారు.

**నిఘా నేత్రం**
ప్రతి విక్రయశాల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి ఫీడ్ను స్థానిక పోలీస్ స్టేషన్కు అనుసంధానించాలని ఆదేశించారు.
పరిమితి దాటితే సీజ్!"అనుమతించిన పరిమితికి మించి బాణసంచా నిల్వ చేస్తే వాటిని వెంటనే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తయారీ కేంద్రాల్లో కార్మికులు సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులనే ధరించాలి. నిబంధనల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా టపాసులు నిల్వ చేస్తే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## దళితుల భూములను పరిరక్షిస్తాం ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 04**
రాష్ట్రవ్యాప్తంగాఅన్యక్రాంతమైన దళితుల భూములను పరిరక్షిస్తామని ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం స్పష్టం చేశారు. బుధవారం పట్టణానికి చెందిన ఎస్సీ మహిళా మాచర్ల మరియమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ కే బి ఆర్ డిగ్రీ కళాశాల పరిశర ప్రాంతంలో సర్వే నెం.1053-18/డీ2 భూమిని కమిషన్ పరిశీలించింది.
అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ రికార్డులను పరిశీలించడం జరిగింది.
స్థానిక కేసీపీ గెస్ట్ హౌస్ నందు దళితుల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి, పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్లకు చెందిన మరియమ్మ, ఇతరులు కలిసి, వారి



వ్యవసాయ భూమిని స్థానిక ఎస్ కే బి ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన భూమిగా నమోదు చేసి,
నిషేధిత భూముల జాబితాలో చేర్చారని ఆరోపిస్తూ కమిషన్ను ఆశ్రయించారన్నారు. వారి ఫిర్యాదు మేరకు మాచర్ల పట్టణంలో పర్యటించామన్నారు.
ఆ భూమిని పరిశీలించి, రెవిన్యూ అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. అనంతరం కేసీపీ గెస్ట్ హౌస్ నందు స్వీకరించిన అర్జీలను పరిశీలించి,




తక్షణమేపరిష్కారించాలనిఅధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, పట్టణ సీఐ వెంకట రమణ, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
పర్యటనలో భాగంగా పలువురు అధికారులు కమిషన్ మెంబర్ ను ఘనంగా సన్మానించారు.

## పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**జనసముద్రం న్యూస్,చిన్న వాల్తేర్**
**విశాఖపట్నం, మార్చి 5, 2026:**
నేడు ఈస్ట్ పాయింట్ కాలనీలోని గాయత్రి విద్యాపరిషత్ (మీడు) పాఠశాల విద్యార్థులకు బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 సెట్ల విద్యా సామాగ్రిని (ర్ఫ్ఆశీఖుతీఎ) ఘనంగా పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 గవర్నర్ శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ గారు తన చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లను అందజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన కొనియాడారు.
పాఠశాల పిల్లలకు పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని పంపిణీ చేసిన వారిలో:
- శ్రీ బొట్టా వేణుగోపాలరావు (అధ్యక్షులు)
- శ్రీ దండు నాగేశ్వరరావు (కార్యదర్శి)
- శ్రీ ఎమ్.బి. భానుమూర్తి (కోశాధికారి)
- శ్రీ పి. గోవిందరావు (మాజీ అధ్యక్షులు)

మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.
విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారికి అండగా





నిలిచిన బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ బృందానికి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మధురవాణి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి దాతృత్వం విద్యార్థులలో చదువుపై మరింత ఆసక్తిని పెంచుతుందని ఆమె ఆకాంక్షించారు.



## చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు ఎక్కడ మీ జాడలు

### బాల్యంతో మగ్గుతున్న పిల్లల జీవితాలు బొగ్గు పాలు

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చ్ 04**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో బాలలు చెత్త పేపర్లు వాటర్ బాటిల్ సేకరిస్తున్న దృశ్యం దాదాపు వారం రోజులుగా ఇక్కడే సేకరిస్తున్నట్లు మనందరం చూస్తున్న విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించకపోగా చోద్యం చూస్తున్నారా అంటున్న అక్కడ ప్రత్యక్షమవుతున్న మేధావులు విద్యావంతులు న్యాయవాదులు పలువురు ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు తెలిపారు
మండలంలో దాదాపు వేయి మంది పైగా ఇలాగే పాఠశాలలో చదువుకోవలసిన వయసులో రోడ్ల ప్రక్కన వాటర్ బాటిల్ సేకరిస్తున్న ఎంతోమంది విద్యార్థులనువీడియోల రూపంలో ఫోటోల రూపంలో సేకరిస్తూ పత్రికా రంగానికి ప్రత్యేకంగా తెలిపారు.

## పేకాట శిబిరాలపై వన్ టౌన్ సీఐ మెరుపుడు దాడి.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.04.**

గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాపల మార్కెట్ సమీపంలోని వినాయకుని గుడి సందులో తేదీ 03-03-2026 న అర్ధరాత్రి సమయం లో పేకాట ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం అందిన మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐకొండపల్లి శ్రీనివాస్ తమ సిబ్బంది సహాయంతో సదరు ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా జూదం ఆడుతున్న 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు రూ.13,670/- నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంగా సిఐ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## అగ్ని ప్రమాదంలో కిరాణా దుకాణం దగ్ధం
## దుకాణం యజమాని ఆవేదన వ్యక్తం



**జిల్లాఇంచార్జి ,జనసముద్రం న్యూస్.ఫిబ్రవరితేది 4**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొయ్యూరు మండలం బాలారం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో గాదిరాజు రమణకు చెందిన కిరాణా దుకాణం పూర్తిగా దగ్ధమైంది.

దుకాణంలో నిల్వ ఉంచిన పప్పులు, నిత్యావసర సరుకులు, సామాగ్రి తదితర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ ఘటనలో సుమారు రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు రమణ తెలిపారు.జీవన విధానం లో ముఖ్యం మైన ఆధారం విద్యుత్,షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేదా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారా అన్న విషయంపై స్పష్టత రాలేదని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం తక్షణ సహాయం అందించి నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు..

## నేటి నుంచి శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ వార్షికోత్సవాలు





**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.04.**

శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ 28వ వార్షికోత్సవ వేడుకలను గురువారం నుంచి శనివారం వరకు నిర్వహించనున్నారు.

ఈ విషయాన్ని కాలేజీ యాజమాన్యం బుధవారం తెలిపింది. ఈ3రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూకే కాకినాడ వీసీ డాక్టర్ సీఎస్ఆర్కే ప్రసాద్ శనివారం ముఖ్య అతిథిగా రానున్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వాలు కృషి



<u>మాట్లాడుతున్న సూపర్వైజర్ సుబ్బమ్మ.</u>

**జనసముద్రం న్యూస్ ,మార్చి 4 .పుల్లలచెరువు.**

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని అంగన్వాడీ సూపర్వైజర్ కె.వి.సుబ్బమ్మ తెలిపారు.జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిషన్ శక్తి 20 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించినట్లు ఆమె తెలిపారు.

గర్భవతులు,బాలింతలు,కిశోర బాలికలతో సమావేశం నిర్వహించారు.సమాజంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు.ఎస్ హెచ్ జి గ్రూపుల మహిళలకుతల్లులకు రుణ మేళా గురించి,ఎలా గ్రూపులు చేయాలో వారువివరించారు.నాయుడుపాలెంలోని అంగన్వాడీ కేంద్రాలను సూపరవైజర్ లు కె.వి.సుబ్బమ్మ,విజయలక్ష్మి,పద్మజ లు సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం నూనె.వెంకటయ్య,ఎన్జీవో ధర్మానాయక్,అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్న,జయమ్మ,కాశమ్మ,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పలివెల ఆర్థిక సహాయం



**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 4 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని సింగవరం గ్రామానికి చెందిన పేదపాటి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులనుసిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు బుధవారం పరామర్శించారు.

ఈ సందర్భంగా 15 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## జంట హత్యల కేసులో నలుగురు నిందితుల అరెస్ట్



**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 4 / జనసముద్రం న్యూస్ :**

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై దాడి చేసి, అడ్డువచ్చిన అత్తను దారుణంగా హత్య చేసిన ఘటన బొబ్బిల్లిలంక గ్రామంలో చోటు చేసుకున్న విషయం తెలిసినదే. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు 24 గంటల్లోపే అరెస్ట్ చేశారు. బొబ్బిల్లిలంకకు చెందిన సోడదాసి సీతారామరాజు (ఏ1) తన భార్య లతతో మనస్పర్థల కారణంగా విడిపోయి ఉంటున్నాడు. లత తన పుట్టింటి వద్ద ఉండటంతో, సీతారామరాజు అనుమానంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 2వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో తన స్నేహితులు రమేష్ (ఏ2), అజయ్ కుమార్ (ఏ3), సురేష్ (ఏ4)లతో కలిసి భార్యపై కత్తితో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. ఈ క్రమంలో అడ్డువచ్చిన అత్త గుమ్మడి లక్ష్మి (51) ని నలుగురు కలిసి దారుణంగా నరికి చంపారు. గుమ్మడి లక్ష్మి కుమారుడైన గుమ్మడి వరప్రసాద్ ఫిర్యాదు మేరకు సీతానగరం ఎస్ఐ డి. రామ్ కుమార్ కేసు నమోదు చేశారు. కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో వేగంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, 24 గంటల వ్యవధిలోనే నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. నిందితులకు గత నేర చరిత్ర ఉన్నట్లుగా గుర్తించి వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగిందని సీఐ మూర్తి తెలిపారు.

## యమపాశంగా మారిన రైల్వేకోడూరు దుకాణాలు...!!

### ఆదమరచి నిద్రపోతున్న పోలీస్ యంత్రాంగం..?చిల్లర డబ్బులు వసూలు చేసుకోవడంలో బిజీగా ఉన్న పంచాయతీ సిబ్బంది...!!


**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**మార్చి 4,జనసముద్రం న్యూస్**

**వివరాలకు వెళితే...**


తిరుపతి జిల్లా నియోజకవర్గంలోని రైల్వేకోడూరు పట్టణంలో బైపాస్ లేకపోవడం వల్ల కొన్ని వేలమంది ప్రతిరోజు కోడూరు పట్టణం నుండి, భారీ నుంచి అతి భారీ వాహనాలు ఈ మార్గన పోతుంటాయి... కానీ రోడ్డు చుట్టుపక్కల దుకాణాలు, టీ బంకులు దగ్గర వాహనాలు అడ్డదిడ్డంగా పెట్టడం వల్ల ప్రజలు రోడ్డు మీద నడిచి సమయంలో వాహనాలు కిందికి వచ్చేస్తున్నారు.. ట్రాఫిక్ కంట్రోల్ చేయాల్సిన పోలీసులు సిబ్బంది లేరు అనే కారణం చూపిస్తూ పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఎక్కడా కూడా ట్రాఫిక్ కంట్రోల్ అనేది లేకుండా చేస్తున్నారు... రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్క ట్రాఫిక్ యూనిఫాంలో ఉన్న కానిస్టేబుల్ కూడా లేకపోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది...

టోల్గేట్ దగ్గర కొందరు టీ షాప్ యజమానులు సిగరెట్లు, పాన్ పరాగులు ,గుట్కాలు మరి ఎన్నో అమ్ముతుండడం వల్ల రోడ్లమీద ఎదేచ్ఛగా పిల్లలు స్త్రీలు నడుస్తున్న కూడా పట్టించుకోకుండా.. పక్కకు కూడా వెళ్లకుండా ఏడు నుండి పది మంది వరకు గ్రూపులు గ్రూపులుగా నిలబడి ధూమపానం చేస్తుంటారు..

ఎవరన్నా నిలదీస్తే మహిళలు అని కూడా చూడకుండా, వారి మీద దౌర్జన్యం చేస్తుంటారు...









ఈ సెంటర్ల దగ్గర నిలబడి అమ్మాయిలను టీజ్ చేస్తుంటారు... కనీసం దుకాణాల వారిని పిలిపించి వారికి ట్రాఫిక్ రూల్స్ తెలియజేసి అవి పాటించకపోతే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే పరిస్థితి రైల్వే కోడూరు పోలీస్ వారిలో కనిపించడం లేదు... రోడ్లమీద ధూమపానం చేస్తూ, రోడ్లమీద తోపుడు బండ్లు, టు వీలర్ వెహికల్ లు, ఫోర్ వీలర్ సిక్స్ వీలర్ వెహికల్స్ అడ్డదిడ్డంగా నిలిపేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బాధ్యత లేని వారి గురించి పోలీసు వారు చొరవ తీసుకుంటే...మరెవరు తీసుకుంటారు.. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత పోలీసు వారికి లేదా అని రైల్వే కోడూరు ప్రజలు, మహిళలు, విద్యార్థులు, పిల్లలు, వృద్ధులు, వాపోతున్నారు... రైల్వే కోడూరు ప్రజలకు (ట్రాఫిక్ యూనిఫామ్) ఒక వైట్ యూనిఫామ్ ఉంటుంది అనే విషయం కూడా ఇంతవరకు తెలియదని, అలాంటి పరిస్థితుల్లో రైల్వే కోడూరు ప్రజలను అధికారులు ఉంచారని.. మేధావులు,విద్యార్థులతల్లిదండ్రులువ్యక్తపరుస్తున్నారు. వెంటనే రైల్వే కోడూరులో ఈ సమస్యను పరిష్కరించకపోతే పోలీస్ వారీ బాధ్యత రాహిత్యం కనిపిస్తుందనిపాదాచార్యులు, వృద్ధులు, వికలాంగులు వారి గాధను వ్యక్త పరుస్తూ చెప్పుకొచ్చారు..

## విద్యార్థినీలకు ఆర్థిక అక్షరాస్యతపై చైతన్యం







**అర్ధవీడు మార్చి 4 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడులోనికస్తూరిబాగాంధీబాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నేషనల్ బ్యాంక్ ఫోర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డు) సహకారంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత రూపంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గురువారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుతోపాటు బ్యాంకులో పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. చిన్న వయసులోనే సేవింగ్స్ ఖాతాలు ప్రారంభించి డబ్బును భద్రపరచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యకు, ఇతర అవసరాలకు సాయపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా ఉన్నత చదువుల కోసం విద్యా రుణ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. అదేవిధంగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన , అటల్ పెన్షన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రాముఖ్యతను వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినీలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జె. జయమ్మ, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు..!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 4 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు శక్తి టీమ్ సభ్యులు ఈ రోజు వివిధ విద్యాలయాలు,పాఠశాలలనుసందర్శించిఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.


ఈ కార్యక్రమాలలో ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు, టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలు మరియు వాటిని నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలపై వివరణాత్మకంగా చర్చించారు.

అమ్మాయిలు అన్ని రంగాలలో ముందంజలో నిలవాలని, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగాఎదుర్కొనేమనోబలాన్నిపెంపొందించుకోవాలని సూచించారు.

అలాగే చెడు ఆకర్షణలకు లోనుకాకుండా చదువుతో పాటు తమ బలాలు, బలహీనతలను తెలుసుకుని వివిధ రంగాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఆత్మహత్య వంటి ఆలోచనలను పూర్తిగా నివారించి, ఏ సమస్య వచ్చినా చట్టపరమైన మరియు కుటుంబ సహకారంతో పరిష్కారం పొందాలని సూచించారు.బాల్య వివాహం నేరమని, దాని వల్ల బాలికల భవిష్యత్ చిన్న భిన్నం అవుతుందని విద్యార్థినీలకు తెలియజేశారు..











## భారత కమ్యూనిస్టు పార్టీ మహా సభ

**కుందుర్పి, మార్చి, 4 ,జన సముద్రం;**

మండలం వడ్డె పాలెం శాఖ మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పాలెం నారాయణ స్వామి సహాయ కార్యదర్శి మల్లికార్జున తాలూకా కార్యదర్శి గోపాల్ రావడం జరిగింది వడ్డే పాలెం శాఖా మహాసభలో జిల్లా కార్యదర్శి నారాయణస్వామి గారు జండా ఆవిష్కరించడం జరిగింది కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నినాదాలు ఇవ్వడం జరిగింది శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా సీనియర్ కామ్రేడ్ గిలి గిలి మల్లప్ప మనవడు మంజునాథ్ సహాయ కార్యదర్శిగా గోపాల్ ను ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా రాజశేఖర్ రాజకుమార్ యువరాజు శివప్ప నాగరాజు యువరాజ్ లను ఎన్నుకోవడం జరిగింది సభ్యులు కొంతమంది పార్టీ సభ్యత్వాన్ని కొత్తగా స్వీకరించడం జరిగింది .





అందులో ఫీల్డ్ అసిస్టెంట్ చండ రంగప్ప వెంకటరాజు శివ ఓబుళపతి గోవిందప్ప నరసింహులు దేవీరమ్మ వీరన్న సరోజమ్మ శైలజమ్మ పెద్దక్క సునీల్ తదితరులు రావడం జరిగింది . పార్టీకి కొత్త సభ్యత్వం చేరికపై జిల్లా నాయకులు ప్రశంసలు కురిపించారు పార్టీ సభ్యత్వం పెంచడంలో వడ్డె పాలెం మునుముందుకు వెళ్తుండడంపై జిల్లా నాయకులు అభినందించారు... అప్రిషియేట్ చేయడం జరిగింది

# అంగరంగ వైభవంగా చెన్నకేశవుని కళ్యాణం

- భక్తుల రద్దీతో కిటకిటలాడిన కళ్యాణ ప్రాంగణం
- శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతు నిర్వహించిన రుత్వికులు
- కనులారా వీక్షించి తరించిన భక్తజనం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్ర న్యూస్ మార్చి 4:**

సుజాతనగర్ మండల కేంద్రంలోని కొండపై కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి తిరు కళ్యాణ మహోత్సవంను ఆలయ అర్చకులు కంజర్ల సత్యనారాయణ ఆచార్యులచే బుధవారం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంతో ప్రాచుర్యం కలిగిన ఈ స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి మండలంలోని చుట్టుపక్క గ్రామాల నుంచే కాకుండా, సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ కళ్యాణ క్రతవును వీక్షించడానికి వస్తూ ఉండడం పరిపాటి.


ఈ తిరు కళ్యాణానికి స్థానికులు గుడిబండ వెంకట కమలా మనోహర్ ఇంటి నుంచి మేళ తాళాలతో , మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణానికి, ముత్యాల తలంబ్రాలను తీసుకువచ్చి, రుత్వికులకు సమర్పించారు.



కళ్యాణం నిర్వహిస్తున్న రిత్వికులు

అట్లయితే బావుంటుంది గురువుగారు

ఈ కళ్యాణ క్రతువు మహోత్సవ వేడుకల కోసం ప్రత్యేకంగా వేసిన షామియానాలతో,చలువ పందిళ్ళ మండపంలో, శాస్త్ర యుక్తంగా, రుత్వికుల వేద మంత్రోచ్చారణల మధ్య, స్వస్త శ్రీ చాంద్రమానేన, శ్రీ విశ్వావసు నామ సంవత్సర, ఫాల్గుణ మాస, బహుళ పాడ్యమి బుధవారం ఉదయం గం. 10.01 నిమిషములకు, పెండ్లి కుమారుడైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ చెన్నకేశవ స్వామి, పెండ్లి కుమార్తెలైన అఖిలాండకోటి జగన్మాతలైన శ్రీదేవి, భూదేవి లతో కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.



వచ్చామూర్తులను ఊరేగిస్తున్న చెన్నకేశవ స్వామి భక్త కమిటీ

ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి, తరించారు.

అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

మేళ తాళాలతో, డప్పు వాయిద్యాల నడుమ, సాయంకాలం పురవీధుల్లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామిఉత్సవమూర్తులను ఊరేగించారు.

# తంపులూరులో ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్షికోత్సవం.

**( జనసముద్ర న్యూస్) మార్చి 4 టేక్మాల్**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని తలుపులూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం విఘ్నేశ్వర పూజ అఖండ దీపారాధన కార్యక్రమాలు జరిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి భక్తులు పవిత్ర జలాలను తీసుకెళ్లి లింగాభిషేక, కార్యక్రమాలతోపాటు అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్త జనానికి అన్నదాన



కార్యక్రమం భజన గీతాలతో శివాలయం మారుమోగింది. ఇందులో గ్రామస్తులు అధిక



సంఖ్యలో పాల్గొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపకు పాత్రులయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు

- ప్రజల కోసం పనిచేసేది తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి
- రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వమేనని
- ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం పేర్కొన్నారు,

**ఎల్లారెడ్డిపేట,జనసముద్ర న్యూస్ మార్చి 04 :**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం బుధవారం

ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం స్థానిక గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఎంపీడీవో సత్తయ్యను మండల సర్పంచ్ ల ఫోరం అద్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఎఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉపసర్పంచ్ వార్డు సభ్యులను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు బైరి శోభ రాజిరెడ్డి బుధవారం ఆహ్వానించారు,

వారి ఆహ్వానం మేరకు బుధవారం వెళ్లి ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ లు రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారు బైరి శోభ రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయలతో తాను ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోగలిగినానని ముఖ్యమంత్రి కి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు బైరీ శోభ రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు,

ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను







గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు, అర్హులైన వారి అందరికీ ఎక్కువ శాతం పెద్ద గ్రామమైనందున రెండవ విడుత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలానికి 648 ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుత మంజూరు అయ్యాయని అందులో 510 ఇల్లు స్లాబ్ లెవల్ కు వచ్చినాయని నియోజకవర్గంలో చక చక జరుగుతున్నాయని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట సారేగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తన సంత ఖర్చులతో త్వరలో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు,

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహెబ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి గోగూరి శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్, సాయి ప్రేమ్ గుర్రాల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి అందె బాబయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థిని అస్వస్థత ఎగ్జామ్ రాస్తుండగా ముక్కులో రక్తస్రావం

## ఎల్కతుర్తి కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి

**ఎల్కతుర్తి, మార్చి 04,(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్. రమ్య అనే విద్యార్థిని అనుకోని ఘటనలో గాయపడింది.

సమాచారం ప్రకారం, అకస్మాత్తుగా కోతులు రావడంతో భయంతో తప్పించుకునే ప్రయత్నంలో ఆమె మెట్లపై నుంచి కిందపడిపోయింది. వెంటనే ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. అదే రోజు ఆమెకు గణితం పరీక్ష ఉండటంతో మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రానికి పంపించారు. ఉదయం సుమారు 11:30 గంటలకు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించి పరీక్ష రాస్తుండగా, కొద్దిసేపటికే ఆమె ముక్కులో నుంచి రక్తస్రావం ప్రారంభమైంది. దీనిని గమనించిన పర్యవేక్షకులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి ఆమెను ఎంజీఎం హాస్పిటల్కు తరలించారు.

ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై మరిన్ని



వివరాలు తెలియాల్సి ఉన్నాయి.



# ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట పట్టణంలో ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్స్ సెంటర్ సర్వం సిద్ధం.


**జనసముద్రం, మార్చి 04, జగ్గయ్యపేట నియోజకవర్గం**

ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్స్ రెడీ మొత్తం సెంటర్ లో 10 అవి జగ్గయ్యపేటలోని చేగో విద్యాలయం బాయ్స్ హై స్కూల్ లిటిల్ ఏంజెల్స్ చిల్లకల్లు హై స్కూల్,చిల్లకల్లు ఆల్ సైన్స్ గండ్రాయి తదితర పాఠశాలలో తనిఖీ చేసి పూర్తి వివరాలు పంపించడమైనది అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది.


# 14 న నుంచి . చిన్న వెంకన్న ఆలయంలో సాయం కాలార్చన సమయంలో మార్పు.

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 4 ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సూర్యాస్తమయ కాలాన్ని అనుసరించి వేసవి కాలం ప్రారంభం కావడంతో సాయంకాలార్చన సమయాన్ని ఈనెల 14న నుంచి మార్పు చేస్తున్నట్లు ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి తెలిపారు .సాధారణంగా రోజు సాయంత్రం 5:00 గంటలకు నుండి 6:30 వరకు సాయంకాలర్చన నిర్వహిస్తారు. అయితే వేసవికాలం కారణంగా ఈ సమయాన్ని సాయంత్రం 5:30 గంటల నుండి 7:00 గంటలకు వరకు మార్పు చేస్తున్నట్లు బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనము ప్రతిరోజు సాయంత్రం 5:30 వరకు లభించును మరలా సాయం కాలార్చన అనంతరం 7:00 గంటలకు స్వామివారి దర్శనము లభించును ఈ మార్పును భక్తులు గమనించాలని ఈవో కోరారు.



# చిన్న వెంకన్న సేవలో అదనపు సోలిసీటల్ జనరల్




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 4 ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ అదనపు సోలిసిటల్ జనరల్ , తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ దంపతులు బుధవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామి వారి జ్ఞాపికను అందించారు.

# 20న చిన్న వెంకన్నకి ఉగాది ఉత్సవం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 4 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 20న శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఉగాది మండపంలో ఆరోజు సాయంత్రం 6 గంటలకు ఉభయ దేవేరులతో శ్రీవారు ఆలయం నుంచి వెండి శేష వాహనంపై ఊరేగింపుగా మండపం వద్దకు వెళ్తారు. అనంతరం ఆలయ అర్చకులు, పండితులు పంచాంగ శ్రవణం, పండిత సత్కారం, స్వామివారికి భూరి విరాళాలు ఇచ్చిన దాతలకు దేవస్థానం వారు సన్మానం జరుగుతుందని భక్తులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.



# దివ్యాన్గ విద్యార్థుల భవిష్యత్తు కు భవిత కేంద్రాలు తోడ్పడతాయి



భవిత కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో 2 ఇందిరాప్రసాద్.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 4 .పుల్లల చెరువు**

దివ్యంగ విద్యార్థుల భవిష్యత్తుకు భవిత కేంద్రాలు తోడ్పడతాయని ఎంఈవో 2 ఇందిరాప్రసాద్ అన్నారు. మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని ఫిజియో తెరఫీ కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. దివ్యంగ విద్యార్థులకు భవిత కేంద్రంలో అందిస్తున్న సేవలు ఫిజియో తెరఫీ,స్పీచ్ తెరఫీ,ప్రత్యేక విద్యను అందిస్తున్న సిబ్బందిని వారు అభినందించారు. దివ్యంగ విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలను అందించడానికి సిద్ధంగా వున్నామన్నారు. దివ్యంగ విద్యా ర్థులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. క్రమం తప్పకుండా కేంద్రాలకు తప్పకుండా హాజరై విద్యార్థుల అభివృద్ధి కి తల్లిదండ్రులు దోహదపడాలన్నారు. ఫిజియోథెరఫి వైద్యులు అంకారావు వైద్యసేవలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం.ఎం.పూర్ణయ్య,ఐఈఆర్టీ రంజిత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర చైర్మన్ కె కె చౌదరి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 4 జనసముద్రం న్యూస్**

తిరుపతిలోని ఎస్పీ కార్యాలయం నందు SP సుబ్బరాయుడు ని కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి నిన్నటి రోజున పుల్లంపేట మండల పర్యటన సందర్భంలో చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చిన పలు కేసుల గురించి ఎస్పీ తో చర్చించి బాధితులకు న్యాయం చేయాలని కోరిన రాష్ట్ర చైర్మన్ కె కె చౌదరి.




# అభివృద్ధి అంటేనే మద్దిపాటి. శరవేగంగా రోడ్లు పనులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 4 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామం నుండి మెట్టగూడెం మీదుగా వెంకటకృష్ణ పురం వరకు తారు రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ నిధుల నుండి 1.15 కోటి రూపాయలు ఎమ్మెల్యే మంజూరు చేశారు. ఎన్నో ఏళ్లగా రోడ్డు నిర్మాణానికి నోచుకోని ఈ మూడు గ్రామాల మధ్య లింకు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.



ఈ మూడు గ్రామాల నాయకులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మూడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చెయ్యాలి అంటేనే ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అని నియోజవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram